## 75th Constitution Day celebrations at RajahmundryGovernmentCollege (A)

On Tuesday, the 75th Constitution Day celebrations were held at Rajahmundry Government Arts College under the auspices of the Department of Political Science at Dr. B.R. Ambedkar Seminar Hall. First, floral wreaths were garlanded and tributes were paid to the statue of Dr. B.R. Ambedkar located in the college premises.

Speaking as the chief guest for the Constitution Day celebrations, District Legal Services Authority Secretary and Senior Civil Judge K. Prakash Babu, while extending greetings on the 75th Constitution Day, explained to the students that everyone should abide by the Constitution of India with a pure heart and the importance of the writing of the Constitution of India. College Principal Dr. Ramachandra R. K. said that every citizen should respect the Constitution of India and if you read the Preamble of the Constitution, you will know its values. Bar Association President Sri. Tavvala Veerendranath, speaking, explained the importance of Constitution Day. Dr. P. Babji, Head of the Department of Political Science, said that the Constitution Day is celebrated every year on the day when Bharat Ratna Dr. B. R. Ambedkar, as the Chairman of the Drafting Committee of the Constitution of India, drafted it and approved it on November 26, 1949. Senior Advocate Sri.P. Srinivasa Rao, speaking, explained to the students about the importance of the legislative branch, the executive branch, the judiciary branch, and the importance of fundamental rights. Dr. Sita Mahalakshmi, a lecturer in Political Science, said that the Constitution was written to provide justice, equal rights, and respect for the personalities of all, and that it would be shaped to express national unity. College students K. Gayatri Bheem Shankar, A. Sridevi, and K. Satyavati spoke about the


importance of Constitution Day. Later, the Preamble of the Constitution was read out by the students and they took the oath.

Later, prizes and certificates were given to the students who participated in essay writing, poetry and quiz competitions and won. Political Science teacher Mrs. Farha Esrun successfully conducted the Constitution Day program. College Vice Principal Dr. D. V. Sriramamurthy, Political Science Department teachers Mrs. K.P.B.L. Saroja, Sri. Ch. Rama Rao, Sri. A. Ramakrishna, Social Work teachers Kumari S.Rani, Kumari Kusuma Kumari, Philosophy teacher Sri. S.Surya Narayana and teachers of various departments, college students and students participated.






Under the Aegis of
NALSA & APSLSA
OBSERVATION
OF LAW DAY
GOVERNMENT COLLEGE, RAJAHMUNDRY
DEPARTMENT OF POLITICAL SCIENCE




Under the Aegis of
NALSA & APSLSA
OBSERVATION
OF LAW DAY
DATE : 26-11-2024
GOVERNMENT COLLEGE, RAJAHMUNDRY
DEPARTMENT OF POLITICAL SCIENCE
SAMVIDHAN DIWAS

# రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల
# 75 వ రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

రాజమహేంద్రవరం , ప్రజావార్త పత్రిక :

రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో మంగళవారం 75 వ రాజ్యాంగ దినోత్సవం వేడుకలు రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెమినార్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ముందుగా కళాశాల ఆవరణలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి అయిన కే. ప్రకాష్ బాబు గారు మాట్లాడుతూ 75 వ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ భారత రాజ్యాంగానికి లోబడి నడుచుకోవాలని పవిత్ర భావంతో ఉండాలని, భారత రాజ్యాంగ రచన ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్కే




మాట్లాడుతూ ప్రతి పౌరుడు భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని, రాజ్యాంగ పీఠిక చదివితే అందులో విలువలు తెలుస్తాయని పేర్కొన్నారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ. తవ్వల వీరేంద్రనాథ్ మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవ ప్రాముఖ్యతను గురించి వివరించారు. రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ పి. బాబ్జి మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచన కమిటీ చైర్మన్గా ముసాయిదా రూపొందించి 1949 నవంబర్ 26న ఆమోదించిన రోజున ఏట రాజ్యాంగ దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు. సీనియర్ అడ్వకేట్ శ్రీపీ. శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ శాసన శాఖ, కార్యనిర్వాహక శాఖ, న్యాయశాఖ యొక్క ప్రాముఖ్యతను మరియు ప్రాథమిక హక్కుల ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు వివరించారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్. సీతామహాలక్ష్మి గారు సమన్యాయం, సమాన హక్కులు, కల్పిస్తూ అందరి వ్యక్తిత్వాలు, గౌరవించేలా రాజ్యాంగం రచించారని జాతీయ ఐక్యతను




చాటుకునేలా అది రూపుదిద్దుకుంటుందన్నారు. రాజ్యాంగ దినోత్సవ ప్రాముఖ్యతను గురించి కళాశాల విద్యార్థులు ప్రసంగించడం జరిగినది. తర్వాత విద్యార్థుల చేత రాజ్యాంగ పీఠిక చదివించి వారిచే ప్రమాణం చేయించినారు. అనంతరం వ్యాసరచన వక్తృత్వం క్విజ్ పోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంస పత్రాలు ప్రధానం చేశారు కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డి. వి. శ్రీరామ మూర్తి గారు వివిధ శాఖల అధ్యాపకులు రాజనీతి శాస్త్ర అధ్యాపకులు శ్రీమతి ఫర్హా ఎస్రుబ్, శ్రీమతి కె.వి.బి.ఎల్ సరోజ, శ్రీ సి హెచ్ రామారావు, శ్రీ ఎ రామకృష్ణ సోషల్ వర్క్ అధ్యాపకుల కుమారి ఎస్. రాణి, కుమారి కుసుమ కుమారి తత్వశాస్త్ర అధ్యాపకులు శ్రీ. సూర్యనారాయణ మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు
తూర్పుగోదావరి



# రాజ్యాంగంపై పవిత్ర భావనతో ఉండాలి




**రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ఆశయ సాధనకు అన్ని వర్గాలు కృషి చేయాలని పలువురు పిలుపునిచ్చారు. 75వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం పలుచోట్ల కార్యక్రమాలు నిర్వహించారు.**

**దేవీచౌక్:** ప్రతి ఒక్కరూ రాజ్యాంగానికి లోబడి నడుచుకోవాలని న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాష్‌బాబు అన్నారు. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలోని నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగం పట్ల పవిత్ర భావంతో ఉండాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ కె.రామచంద్రరావు మాట్లాడుతూ రాజ్యాంగ పీఠిక చదివితే అందులోని విలువలు తెలుస్తాయన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తవ్వల వీరేంద్రనాథ్, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి.బాల్జి తదితరులు మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందినవారికి ప్రశంసా పత్రాలు, బహుమతులు ప్రదానం చేశారు.